WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-2-2025



## సేవాలాల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

05



03

## అమ్మితే 15... కొంటె 60..!

- రేషన్ బియ్యం రాజకీయ దందా
- పభుత్వ పథకాలకు పెనుముప్పు!
- రేషన్ డీలర్ల ముఠా - సన్న బియ్యం స్కాం విస్తృతి!
- చెక్‌పోస్టులు మౌనం - అక్రమ రవాణాకు ఓపెన్ గ్రీన్ సిగ్నల్?
- ఆంధ్రా వ్యాపారులతో రేషన్ మాఫియాకు నేరుగా లింకులు?

## బ్లాస్టింగ్ మెటీరియల్ మాఫియా



02

EXCLUSIVE

- భద్రతా ప్రమాణాలు లెక్కచేయని పేలుడు పదార్థాల రవాణా
- నల్గొండ నుంచి ఖమ్మం వైపు యథేచ్ఛగా తరలింపులు
- టిఎస్ 19 టిఏ 0967 వాహనం పోలీసుల అదుపులో
- ప్రభుత్వ జోక్యం లేకుంటే పెనుప్రమాదం తప్పదని ప్రజల ఆందోళన

# తెలంగాణ హక్కులకు తూట్లు

## నీళ్లు పోతుంటే ప్రభుత్వం మౌనం

- ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం'బీ..బీఆర్ఎస్ వెనుకడుగు వేయదు..
- ప్రజల కోసం నిరంతర పోరాటం.బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు...
- ప్రజాస్వామ్యంపై దాడి- ఖమ్మం జైల్లో నేతలను పరామర్శించిన కవిత



04

తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ ఉద్యమ తాకిడి పెరిగింది. పాలక కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకుని బీఆర్ఎస్ తన పోరాటాన్ని ఉద్ధృతం చేసింది. ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

ఖమ్మం – మహా

మహా పత్రిక
ANN తెలుగు

# బ్లాస్టింగ్ మెటీరియల్ మాఫియా

## ఆట కట్టించే రోజెప్పుడు?




**ఖమ్మం, ఫిబ్రవరి 15 (మహా):** తెలంగాణలో అక్రమ బ్లాస్టింగ్ మెటీరియల్ రవాణా శృతిమించుతోంది. నల్గొండ జిల్లా నకిరేకల్ నుంచి ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురంలోని ఓ ప్రైవేట్ కంపెనీకి పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలను అనుమతుల్లేకుండానే తరలిస్తున్న ఘటన వెలుగుచూసింది. పట్టపగలే యథేచ్ఛగా తరలింపులు జరుగుతున్నా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడం మరింత అనుమానాస్పదంగా మారింది.

### భద్రతా ప్రమాణాలు గాలికొదిలిన మాఫియా

పేలుడు పదార్థాలను రవాణా చేసే వాహనాలకు నిర్దిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉంది. ఫైర్ సేఫ్టీ కిట్స్, ప్రత్యేకమైన రవాణా అనుమతులు, పోలీసుల పర్యవేక్షణ వంటి నియమాలను పూర్తిగా ఉల్లంఘించి బూస్టర్స్, ఈడీ, డిఎఫ్ లాంటి పదార్థాలను లారీలు తరలిస్తున్నాయి. ఈ రవాణా వెనుక రాజకీయ ప్రమేయం ఉందా? లేకపోతే ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మౌనం దాలుస్తోంది? అనే ప్రశ్నలు ఉధృతంగా చర్చనీయాంశంగా మారాయి.

### నల్గొండ - ఖమ్మం మార్గంలో పెరుగుతున్న అక్రమ రవాణా

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురంలోని ఓ ప్రైవేట్ కంపెనీకి నల్గొండ జిల్లా నకిరేకల్ నుంచి అనుమతుల్లేకుండా పేలుడు పదార్థాలను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వాహనాలకు ఎలాంటి గుర్తింపు లేకుండా, అవసరమైన భద్రతా చర్యలు లేకుండా బ్లాస్టింగ్ పదార్థాలను రవాణా చేయడంపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**భద్రతా ప్రమాణాలు లెక్కచేయని పేలుడు పదార్థాల రవాణా**

**నల్గొండ నుంచి ఖమ్మం వైపు యథేచ్ఛగా తరలింపులు**

**మైనింగ్ శాఖ అనుమతుల్లేకుండానే భారీ సరఫరా**

**టిఎస్ 19 టిఏ 0967 వాహనం పోలీసుల అదుపులో**

**ప్రభుత్వ జోక్యం లేకుంటే పెనుప్రమాదం తప్పదని ప్రజల ఆందోళన**




### టిఎస్ 19 టిఏ 0967 వాహనం
### పోలీసుల అదుపులో

అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో టిఎస్ 19 టిఏ 0967 వాహనాన్ని మలిదేశి చెక్‌పోస్టు వద్ద అడ్డుకున్నారు. వాహనాన్ని పరిశీలించగా భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. అయితే, డ్రైవర్ ఎవరన్నది ఇంకా తెలియరాలేదు. ఈ వ్యవహారంలో మరింత మాఫియా నెట్వర్క్ బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

### ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే
### పెనుప్రమాదం తప్పదని ప్రజల ఆందోళన

అధికార యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేలుడు పదార్థాల అక్రమ రవాణా నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అంశమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోకపోతే రాబోయే రోజుల్లో పెనుప్రమాదం తప్పదని సూచిస్తున్నారు.

### మొత్తం కేసు సమగ్ర విచారణకు
### గురి కావాల్సిన అవసరం

ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు నిందితులు ఎవరు? పేలుడు పదార్థాలు ఎక్కడ ఉపయోగించబోతున్నారు? ఇటువంటి అక్రమ రవాణాలను ఎవరూ అడ్డుకోలేకపోవడానికి అసలు కారణం ఏమిటి? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి అక్రమ రవాణా జరుగుతున్నట్లయితే, అది రాష్ట్రవ్యాప్త సమస్యగా మారే ప్రమాదం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోవాలన్నది ప్రజల ఆకాంక్ష.

## వాడవాడలా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించాలి



**కారేపల్లి, మహా:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా వైరా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు మదన్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించాలని మదన్ లాల్ పేర్కొన్నారు 17/02/2025 ఉదయం నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని 10 గంటల 45 నిమిషాలకు మొక్కలు నాటే కార్యక్రమం 11 గంటలకు ఏన్కూర్ మసీదు నందు ప్రార్థన 12 గంటలకు చర్చి నందు ప్రార్థన 12 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ హాస్పటల్ నందు పేదవారికి పండ్లు బ్రెడ్ ప్యాకెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని మదన్ లాల్ పేర్కొన్నారు,

## హిందూ ధర్మాన్ని కాపాడిన వ్యక్తి సేవలాల్

**చింతకాని, మహా:** భారత హిందూ ధర్మాన్ని పాశ్చాత్తా సాంస్కృతి సాంప్రదాయాలను బంజారాల జీవన విధానానికి అస్తిత్వానికి సాంప్రదాయాలకు ఆటంకం కల్పించిన ఆంగ్లేయుల పరిపాలన పై వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానీయుడు సంతు సేవాలాల్ అని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, డిప్యూటీ తాసిల్దార్ వీరభద్ర నాయక్ లు తెలిపారు. శనివారం మండల పరిధిలో వందనం గ్రామంలో సేవాలాల్ 286వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యా ఆయన మాట్లాడుతూ బంజారా జాతిని మొత్తాన్ని ఒకదాటిపై తీసుకొచ్చి నడిపించిన వ్యక్తి బంజారా తీగల సంక్షేమ నికై తన జీవితాన్ని త్యాగం చేసిన మహామనిషి సంతు సేవాలాల్ అని తెలిపారు. బంజారా జాతి బిడ్డలందరూ ఆయనను జాతిపితగా పిలుచుకుంటూరు సేవాలాల్ జననం ఫిబ్రవరి 15,1939లో భీమా నాయక్ ధర్మని బాయ్ పుణ్య దంపతులకు అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో రాజీవ్ నాయక్ తండాలో జన్మించారని తెలిపారు. ఆయన హిందూ ధర్మం యొక్క గొప్పతనం ప్రజలకు తెలియపరుస్తూ హిందూ ధర్మం లో చొరబడిన పాశ్చాత్తా దురాచారాలను రూపుమాపుటకు ఎంతోగానో కృషి చేశారన్నారు సేవాలాల్ మహారాజ్ సంక్షేమం కొరకు తన బ్రహ్మచారిగా జీవించారని, జీవితంలో జీవించి నన్ని రోజులు ఎలాంటి ప్రలోభాలకు, వ్యామోహాలను లొంగిపోకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం గౌతమ బుద్ధుని బోధనల వల్లే శాంతియుతంగా ఉండాలని జీవాహింస చేయరాదని కోరికలు మనిషి వినాశనంకు దారి తీస్తాయని బంజారాలు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని. జీవితాన్ని ఒక అర్థం ఉండేలా జీవించాలని తెలిపారు. కలరా వ్యాధి వ్యాపించి లక్షల ప్రాణాలు కోల్పోయి హైదరాబాదు నగరం అల్ల కొల్లోలంనికి గురైంది.

## విదేశాలకు బియ్యం ఎగుమతి

రేషన్ బియ్యాన్ని మార్చి, అధిక నాణ్యత కలిగిన సన్న బియ్యంగా మార్చి విదేశాలకు ఎగుమతి చేయడమే తాజా మాఫియా వ్యూహం. కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమ రవాణా జరుగుతోందని విశ్వసనీయ సమాచారం. సరసమైన ధరకే లభిస్తున్న ఈ బియ్యం, ప్రభుత్వ పథకానికి చెందినదని తెలియకుండా, ప్రైవేట్ కంపెనీల ద్వారా విదేశాలకు చేరుతోంది. ఇది కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా, ఇతర రాష్ట్రాల్లోనూ ఇలాగే జరుగుతున్నట్లు సమాచారం.

## డాన్ సత్యం గ్యాంగ్

రేషన్ బియ్యం అక్రమ రవాణాలో 'డాన్' సత్యం గ్యాంగ్ కీలకంగా ఉన్నట్లు బహిరంగ రహస్యంగా మారింది. గోదాముల వద్ద తన స్వంత ముఠాను నియమించి, అక్రమ రవాణాకు మార్గం సుగమం చేస్తున్నాడు. టన్నుల కొద్దీ రేషన్ బియ్యం వేరే స్టోరేజ్ కేంద్రాలకు తరలించి, అక్కడ నుంచి ప్రాసెసింగ్ చేసి సన్న బియ్యంగా మార్చి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నట్లు సమాచారం. ఇదే బియ్యం ఆంధ్రప్రదేశ్‌లోని వ్యాపారులకు అందించబడుతోంది. ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత రేషన్, అక్రమ వ్యాపారం రూపంలో కోట్ల రూపాయల లాభాలను కొందరు వ్యక్తులకు తెచ్చిపెడుతోంది.



## ప్రజలకే అధిక ధరకు తిరిగి అమ్మకం

రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో మరో మోసం దాగుంది. ప్రభుత్వ రేషన్ షాపుల్లో సరఫరా చేసిన బియ్యం మార్కెట్‌లో తిరిగి ప్రజలకే అధిక ధరకు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో 50-60 రూపాయలకు వినియోగదారులకు అమ్మే ఈ బియ్యం, నిజానికి రేషన్ గోదాముల నుంచి అక్రమంగా తరలించబడినదే. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని వాళ్లకే అధిక ధరకు తిరిగి అమ్మడం శోచనీయమైన విషయం.

# అమ్మితే 15... కొంటె 60..!

## రేషన్ బియ్యం రాజకీయ దందా

తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆకలి తీర్చేందుకు ఉచిత రేషన్ బియ్యం పథకాన్ని ప్రారంభించింది. అయితే, ఈ పథకం నిజంగా లబ్ధిదారుల వరకూ చేరుతోందా? లేక, ఒక పెద్ద మాఫియాకు చేతికి చిక్కి కోట్లాది రూపాయల అక్రమ వనరుగా మారిపోయిందా? పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం ట్రాలీల్లో అక్రమంగా తరలిపోతున్నదా? బియ్యం స్మగ్లింగ్ వెనుక రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? చెక్‌పోస్టులు మౌనం పాటించడం వెనుక అధికారుల చేతివాటం ఉందా? ఈ వ్యాపారంలో రేషన్ డీలర్లు, ఆంధ్ర వ్యాపారులు, అంతర్జాతీయ ముఠాలు కలిసి వ్యవస్థను దోపిడీ చేయడమా?

ఖమ్మం - మహా

- పభుత్వ పథకాలకు పెనుముప్పు!
- రేషన్ డీలర్ల ముఠా - సన్న బియ్యం స్కాం విస్తృతి!
- చెక్‌పోస్టులు మౌనం - అక్రమ రవాణాకు ఓపెన్ గ్రీన్ సిగ్నల్?
- ఆంధ్రా వ్యాపారులతో రేషన్ మాఫియాకు నేరుగా లింకులు?
- డాన్ సత్యం గ్యాంగ్ - రేషన్ స్కాం వెనుక అసలు కథ ఏమిటి?

## అధికారుల మౌనం

ఈ రేషన్ స్కాం వెనుక అధికారుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద అక్రమ రవాణా జరగలేదని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వ సీనియర్ అధికారులు, చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, సివిల్ సప్లైస్ అధికారులు - వీరి మౌనం మాఫియాకు అండగా మారిందా? ఈ దందా వెనుక కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్లకు ఉచిత రేషన్ అందించాల్సిన బాధ్యత, కొందరి అక్రమ డబ్బుల వనరుగా మారిందా?

## లబ్ధిదారులకు చేరుతోందా?

ప్రభుత్వం ప్రతి నెలా వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నా, వాస్తవానికి లబ్ధిదారులకు అందుతున్నది కేవలం కొద్ది శాతం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన బియ్యం రేషన్ డీలర్ల గోదాముల్లో నిల్వ ఉండి, తరువాత మాఫియా చేతికి చిక్కి బహిరంగ మార్కెట్లోకి వస్తోందా? ప్రజల కోసం నీయాల్సిన బియ్యం వ్యాపార ముఠాలకు చేరడం ఎలాంటి నేరపూరిత వ్యవస్థకు నాంది పలుకుతోందో ప్రభుత్వం తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## ప్రభుత్వం కన్నెర్ర చేయకపోతే

ఈ అక్రమ రేషన్ స్కాం ఇప్పటికైనా కళ్లెం వేయకపోతే, ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉంది. గోదాముల్లో నిల్వ బియ్యాన్ని సక్రమంగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి. రేషన్ బియ్యం తరలింపును ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి. చెక్‌పోస్టుల వద్ద కఠినమైన తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. లేకపోతే, పేదలకు నూటికి నూరుపాళ్లు అందాల్సిన ఉచిత రేషన్, అక్రమార్కుల చేతుల్లో పడిపోతూనే ఉంటుంది.

## డీలర్ల ముఠా

రేషన్ డీలర్లు పేదల కార్డు మీద అందాల్సిన బియ్యాన్ని పూర్తిగా ఇవ్వకుండా, లబ్ధిదారుల నుంచి 15 రూపాయలకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. పేదల దగ్గర నుంచి కొన్న బియ్యాన్ని టన్నుల కొద్దీ నిల్వ చేసి, తరువాత అక్రమ మార్గాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నారు. అటు ప్రభుత్వ గోదాముల్లో నిల్వ ఉండాల్సిన బియ్యం బయటికి గల్లంతు అవుతోంది. కేవలం కొన్ని జిల్లాల్లోనే లక్షల క్వింటాళ్ల రేషన్ బియ్యం మాయమైపోతున్నట్లు సమాచారం. ఈ బియ్యం మార్కెట్‌లోకి 60 రూపాయలకు చేరుతుండగా, రేషన్ కార్డు దారులకు మాత్రం బియ్యం కొరతగా కనిపిస్తోంది.

## స్మగ్లింగ్‌కు దారి

ప్రభుత్వం పంపిన 100 కిలోల బియ్యంలో కేవలం 20 కిలోలు మాత్రమే లబ్ధిదారులకు అందుతుండగా, మిగతా 80 కిలోలు గోదాముల్లో నిల్వ చేసి, రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్నారు. చెక్‌పోస్టులు, ఆర్టీఏ అధికారులు, పోలీసు యంత్రాంగం నిశ్శబ్దంగా ఉండటం ఆశ్చర్యకరం. ఎక్కడైనా తనిఖీలు పెంచితే, రాజకీయ ఒత్తిళ్లతో కేసులను మూసివేస్తున్నారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకుండా చేయడం, అక్రమ లారీల రాకపోకలు బహిరంగంగా సాగిపోవడం, రేషన్ బియ్యం వ్యాపారం ప్రభుత్వం కన్నుగప్పి జరుగుతోందని రుజువు చేస్తున్నాయి.

# ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ కేసు

## అసలు నిజాలు ఏంటి?

- గైర్హాజరు -ఆర్మీ డిజెర్టర్‌గా మారిన మనోజ్!
- లైంగిక వేధింపులు, క్రిమినల్ కేసుల నేపథ్యం!
- చింతకాని స్టేషన్‌లో దాడి -అట్రాసిటీ కేసు నమోదు!
- సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు - పోలీసుల హెచ్చరిక!
- చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు - వైరా ఏసీపీ స్పష్టీకరణ!

**ఖమ్మం, ఫిబ్రవరి 15, మహా:** ఆర్మీ విధులు ప్రతి భారతీయుడికి గర్వకారణం. కానీ, కొన్ని సందర్భాల్లో కొందరు వ్యక్తులు విధుల నుంచి తప్పించుకోవటమే కాకుండా, వివిధ నేరాల్లో మునిగిపోవడం ఆందోళన కలిగించే విషయం. ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న బూదాల మనోజ్ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విధులకు హాజరుకాకుండా పారిపోయిన ఈ ఆర్మీ జవాన్‌పై రక్షణ శాఖ డిజెర్టర్ ఉత్తర్వులు జారీ చేసింది. పైగా, అతని పై పలుమార్లు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇలాంటి వ్యక్తిపై దాడి జరిగిన ఘటన మరో చర్చనీయాంశం. చివరకు, పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన వ్యవహరించిన తీరు మరింత వివాదాస్పదంగా మారింది.

### ఆర్మీ విధులకు గైర్‌హాజరు

వైరా ఏసీపీ కార్యాలయం ప్రకారం, బూదాల మనోజ్ అనే వ్యక్తి ఆర్మీ విధులకు హాజరు కాకుండా పారిపోయాడు. అతనిపై ఆర్మీ అధికారులు డిజెర్టర్‌గా గుర్తించి, అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 14న, వైరా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లోని ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌కు అప్పగించారు. ఇదే ఘటన గతంలోనూ జరిగింది. అప్పటికీ అతను విధులకు హాజరుకాకుండా మళ్లీ తప్పించుకున్నాడని పోలీసులు వెల్లడించారు.

### లైంగిక వేధింపుల ఆరోపణలు!

ఆర్మీ విధుల నుంచి తప్పించుకోవడం ఒక్కటే కాదు, బూదాల మనోజ్‌పై పలువురు ఫిర్యాదులు కూడా నమోదయ్యాయి. ఒక యువతిని లైంగికంగా వేధించిన కేసు, భార్యను హింసించిన కేసులతో పాటు మరికొన్ని క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. అతని ఆచరణ శైలిని పరిశీలిస్తే, ఇది కేవలం విధుల నుంచి తప్పించుకోవటమే కాదు, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటున్న ఒక వ్యక్తి చర్యలుగా పోలీసులు పేర్కొన్నారు.

### అట్రాసిటీ కేసు నమోదు!

ఇది ఇలా ఉండగా, చింతకాని పోలీస్ స్టేషన్‌లో జరిగిన మరో ఘటన మరో వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చింది. నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులో నిందితుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బూదాల మనోజ్‌పై అక్కడే కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనపై మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### పోలీసులపై అసత్య ఆరోపణలు

చట్టాన్ని తప్పించుకునే ప్రతి ఒక్కరూ పోలీసులపై అసత్య ఆరోపణలు చేయడం కొత్త విషయం కాదు. ఇదే విధంగా బూదాల మనోజ్ కూడా పోలీసులపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిజమైన విషయాలను దాచిపెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, పోలీసులు పూర్తిగా నిష్పక్షపాతంగా విచారణ కొనసాగిస్తున్నప్పటికీ, అతను కావాలనే అర్థరహిత ఆరోపణలు చేస్తూ పోలీసుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నట్లు వైరా ఏసీపీ పేర్కొన్నారు.

### చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు

విద్యుత్తు వంటి ప్రభుత్వ సేవల నుంచి ఆర్మీ విధులు వరకూ, సమాజానికి సేవ చేయాల్సిన వ్యక్తి ఇలా నేరపథంలోకి వెళ్లడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. దీనిపై పోలీసులు స్పందిస్తూ, "చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించం. ఎవరైనా సమాజాన్ని మభ్యపెట్టేలా వ్యవహరిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.



# తెలంగాణ హక్కులకు తూట్లు

## నీళ్లు పోతుంటే ప్రభుత్వం మౌనం

- ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం'బీ..బీఆర్ఎస్ వెనుకడుగు వేయదు..
- ప్రజల కోసం నిరంతర పోరాటం.బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు...
- ప్రజాస్వామ్యంపై దాడి- ఖమ్మం జైల్లో నేతలను పరామర్శించిన కవిత
- ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రదర్శన - ప్రజా గర్జనగా మారిన ఎమ్మెల్సీ కవిత సందేశం

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ ఉద్యమ తాకిడి పెరిగింది. పాలక కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకుని బీఆర్ఎస్ తన పోరాటాన్ని ఉద్ధృతం చేసింది. ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని పాలనను గట్టిగా విమర్శిస్తూ, బీఆర్ఎస్ మళ్లీ మద్దతు పొందడానికి సిద్ధమవుతోందని సంకేతాలిచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర హక్కుల అంశం, నీటి వనరుల దోపిడీ, రైతుల ఆవేదన, గిరిజన హక్కులు, అభివృద్ధి సమస్యలు, బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు వంటి అంశాలపై ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం నుంచే బీఆర్ఎస్ తిరిగి ప్రజా పోరాటానికి నాంది పలుకుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

### ప్రజల్లో నూతన ఉత్సాహం- బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన

ఎమ్మెల్సీ కవిత పర్యటనతో ఖమ్మం పట్టణం కొత్త ఉద్వేగానికి కేంద్రంగా మారింది. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని, ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేశారు. "తెలంగాణను మోసం చేసిన ఈ ప్రభుత్వం ప్రజల్లో నిలబడలేకపోతుంది. అభివృద్ధిని తుంగలో తొక్కి, నాయకత్వం చేతగాని పాలన కొనసాగిస్తే, ప్రజలు సహించరు" అని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ వెనుకడుగు వేయదు. తెలంగాణ కోసం కేసీఆర్ గారు పోరాడినట్లుగానే, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల కోసం నిరంతరంగా పోరాటం చేస్తారు. బీఆర్ఎస్ ఉద్యమం ఇప్పటితో ఆగిపోదు" అని ఆమె చెప్పారు. ఖమ్మం నుంచి పార్టీకి కొత్త ఊపొస్తుందని, ఈ ఉద్యమం ప్రజా నినాదంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### కేంద్రం, ఏపీ ప్రభుత్వంపై పోరాటం తప్పదు

తెలంగాణ రైతులకు సాగునీరు అందక



పోవడమే కాకుండా, రాష్ట్రం తన హక్కులను కోల్పోతుందనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్సీ కవిత కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "తెలంగాణ కళ్ల ముందు నీళ్లు పోతున్నా, సీఎం రేవంత్ రెడ్డి స్పందించటం లేదు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఆగలేదు, కానీ ఇప్పుడు ఏది పని చేయడం లేదు" అని మండిపడ్డారు.

### ఖమ్మంలో అభివృద్ధి నిశ్శబ్దం

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. "రైతుల కష్టాలు పెరిగిపోతున్నాయి, రోడ్లు దెబ్బతిన్నాయి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవు. అయితే ఎందుకు ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు?" అని ప్రశ్నించారు. 'ప్రభుత్వ వైఫల్యాల వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రభుత్వం తక్షణమే అభివృద్ధి పనులను పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలు తమ తీర్పును సరిగా చెప్పడమే కాదు, ఉద్యమించేందుకు కూడా వెనుకాడరు" అని హెచ్చరించారు.

### ప్రజల కోసం నిరంతర పోరాటం

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా ఉద్యమిస్తామని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. "తెలంగాణ ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ ఎప్పటికీ వెనుకడుగు వేయదు. మనం సాధించిన హక్కులను కాపాడుకునేందుకు మళ్లీ పోరాటం చేయాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. "కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా పని చేసింది. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. అందుకే, రాష్ట్రాభివృద్ధి కోసం, హక్కుల కోసం, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ తిరిగి ఉద్యమ బాట పడుతుంది" అని హామీ ఇచ్చారు.. ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. తెలంగాణ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే అంశాల చుట్టూ బీఆర్ఎస్ ఉద్యమం తిరిగి వేగం పుంజుకుంటోంది. ఖమ్మం నుంచే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరేని రమేష్ డిమాండ్

మిర్చి నాఫైడ్ మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

క్వింటాళ్ల మిర్చికి రూ .25వేలు మద్దతు ధర నిర్ణయించాలి..

ఈనెల 18న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి..



**కూసుమంచి, ఫిబ్రవరి 15,మహా:** ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతుకు శ్రమకు తగిన ఫలితం రాకపోగా, పంట పెట్టుబడులు కోసం తీసుకొచ్చిన అప్పులు తీరే పరిస్థితి లేదని, వెంటనే ప్రభుత్వాలు స్పందించి క్వింటా మిర్చి కి రూ.25 వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పోచారం, ముత్యాల గూడెం గ్రామాలలో మిర్చి రైతుల పంట కల్లాల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... రైతులు ఎకరానికి ఎకరా మిర్చి పంట పండించడానికి సుమారు రూ.2.5 నుండి రూ .3.5 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని దీనికి తగ్గట్టుగా పంట కూడా దిగుబడి అంతంత గానే ఉందని, పండించిన మిర్చి పంటను గ్రామాలు నుండి ఖమ్మం మార్కెట్ కి తీసుకెళ్తే అక్కడ ధర లేక రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని, దళారుల చేతులో పడి రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని క్వింటాళ్ల రూ.10 నుంచి 12 వేలు ధర పలుకు తుందని, ఈ ధరతో మిర్చి రైతులకు అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వమే మిర్చిని నా ఫైడ్ -మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, క్వింటాళ్ల మిర్చికి రూ .25వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఖమ్మం లో మిర్చి బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి రైతుల సమస్యల పరిష్కరించాలని పండించిన పంటకు సరియైన మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ.. ఈ నెల 18న ఖమ్మం మార్కెట్ వద్ద మహా ధర్నా ఉందని,అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యద ర్శులు తోట కూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల హన్మం తరావు, చిట్టూరి వెంకన్న, నాయకులు అబ్బులు, రంగా ,చారి, ఉప్పయ్య, కృష్ణయ్య వెంకటయ్య, నరేష్, ఉడుగు వెంకన్న, బాబు, మహిళ రైతులు చిట్టూరి విజయలక్ష్మి, తాటికొండ నీలిమ, పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీలు కవిత, మధుసూదన్ సందర్శన

**ఖమ్మం - మహా:** గిరిజనుల ఆరాధ్యదైవం, మహాన్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లా పాండురంగపురంలోని సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధుసూదన్ శనివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించిన నేతలు, మహరాజ్ ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎంపీ, ఎమ్మెల్సీలను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్ లాల్, హరిప్రియ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రామ్మూర్తి, గుండ్లపల్లి శేషగిరిరావు, బెల్లం వేణు, తక్కళ్లపల్లి అశోక్ రావు, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిఆర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి హాజరు
- మధిర పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోండి
- ఆస్పత్రి అధినేత డాక్టర్ కోట రాంబాబు




**మధిర, ఫిబ్రవరి 15, మహా:** నేడు మధిర పట్టణంలోని కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవలను ప్రారంభిస్తున్నట్లు ఆసుపత్రి అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవల కొరకు మధిర చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు ఖమ్మం హైదరాబాద్ ప్రాంతాలకు అనేక సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కెవిఆర్ ఆస్పత్రి నందు ఆరోగ్యశ్రీ వైద్య సేవలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తన సంతోషం వ్యక్తం చేశారు ఈ వైద్య సేవలను నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ప్రత్యేకంగా హాజరవుతున్నారని తెలిపారు మధిర పరిసర ప్రాంత ప్రజలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలు ఉచితంగా చేయబడతాయని ప్రతి ఒక్కరూ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తన ప్రకటనలో కోరారు

# సింధును సన్మానించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ఫ్రిబ్రవరి 15 ( మహా న్యూస్ ):** 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన సింధు కు ప్రత్యేక అభినందనలు తెలియజేసి 25000/- చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ మరియు తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి మరియు కార్యాలయ సిబ్బంది తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఫ్రిబ్రవరి 15 ( మహా న్యూస్ ):** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారొ , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు



# టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ టెండర్లకుదరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 15, మహా:** ఖమ్మం జిల్లా ప్రజలకు మరియు నిరుద్యోగ యువతకు తెలియజేయునది. మధిర, వైరా, వి.ఎం. బంజర బస్టాండ్లలో టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ (కార్గో) కేంద్రాలను నడిపేందుకు టెండర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం లాజిస్టిక్స్ మేనేజర్ వి. రామారావు గారు ఒక ప్రకటనలో తెలిపారు. లాజిస్టిక్స్ పాయింట్ నడుపుటకు కంప్యూటర్, ప్రింటర్, వేయింగ్ మిషన్ కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో http://tsrtc.telangana.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. పూర్తిగా భర్తీ చేసిన దరఖాస్తులను ఈనెల 24వ తారీకు (ఫిబ్రవరి) నాటికి ఖమ్మం పాత బస్టాండులో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల లోపు సమర్పించవలసినది. మరిన్ని వివరాలకు 9154298582 , 9154298585 నంబర్లను సంప్రదించగలరు.

# రూ.50 వేల ఆర్థిక సాయం



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 15, మహా:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశ్వారావుపేట పట్టణం చిన్నంశెట్టి బజార్‌కు చెందిన మన్యం శివ కుటుంబానికి శనివారం రూ.50 వేల విరాళాలను అందజేశారు. మున్నూరు కాపు సంఘం ద్వారా సేకరించిన రూ.31,500, మన అశ్వారావుపేట గ్రూపు ద్వారా సేకరించిన రూ.15,500, చిన్నంశెట్టి బజార్ యూత్ ద్వారా సేకరించిన రూ.3,000 మొత్తంగా రూ.50 వేల నగదును శివ కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి, విరాళాల ద్వారా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి మున్నూరు కాపు సంఘం ఈ తరహా కార్యక్రమాలు అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, గౌరవ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, సభ్యులు మట్లకుంట కామేశ్వరరావు, కర్నాటి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి అప్పారావు, శెట్టిపల్లి రఘురాం, గుండెపునేని ఉపేంద్రరావు, తిరునాటి సంజయ్ కుమార్, స్నేహిత్ నాయుడు, బండి మనోజ్, ఈదర సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం అన్నదానం



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 15, మహా:** జూపల్లి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శని వారం కూడా కొనసాగింది. గత కొన్ని మాసాలుగా సమితి యాచకులకు భోజనాలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా మునీర్ పాషా చేతుల మీదుగా యాచకులకు భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొని సహకారం అందించారు. సమాజంలోని నిరుపేదలకు, యాచకులకు సహాయం చేయడమే తమ లక్ష్యమని సమితి సభ్యులు తెలిపారు. స్థానికులు సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇతరులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ




**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 15 ( మహా న్యూస్ ):** కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. ఈఎస్డి కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డి ఎం రఘు పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

# సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 15 ( మహా న్యూస్ ):** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శనివారం జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



# ఎంపీటీసీ-జడ్పిటిసి తుది పోలింగ్ స్టేషన్ల జాబితాల ప్రదర్శన

**బోనకల్,ఫిబ్రవరి 16,మహా:** ఎంపీటీసీ/జడ్పిటిసి-2025 ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీల వారీగా తుది పోలింగ్ స్టేషన్ల జాబితాలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి ఆధ్వర్యంలో నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని 22 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఈ పోలింగ్ స్టేషన్లో యొక్క జాబితాను ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరణీయం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 మహా: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అనుసరణీయం అని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు సూచించారు. మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతి మహోత్సవం సందర్భంగా శనివారం కార్యక్రమం. నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...యావత్ భారత్ దేశం అంతా చిన్నాభిన్నంగా ఉన్నా బంజారా సమాజాన్ని ఏకం చేశారని గుర్తు చేశారు. మూఢ నమ్మకాల నుంచి హింసా, మద్యపానం, పొగత్రాగటం, మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన సాత్విక జీవనం కొనసాగించాలని సూచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం పెద్దలు తేజావత్ కోటేశ్వరరావు, ఇస్లావత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులను నష్టాల బారి నుంచి కాపాడాలి



**ఖమ్మం సిటి, మహా:** మ్మం మిర్చి మార్కెట్లో రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, అఖిల భారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసింది. రైతుల ప్రకారం, గత ఏడాది ఇదే సమయంలో మిర్చికి రూ. 20,000-25,000 ధర పలికితే, ఈ ఏడాది ధర రూ. 12,000-13,000కు పడిపోయింది. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతులకు ఈ ధర పతనం తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చిందని వారు వాపోయారు. మిర్చి ధర తగ్గడానికి అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం చూపుతోందని అంటున్నా, వాస్తవానికి ఖరీదుదారులు సిండికేట్‌గా వ్యవహరించి ధరను కృత్రిమంగా తగ్గిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. మార్కెట్లో సరుకు కొనుగోలు చేయకుండా జండా పాటలో పాల్గొనకపోవడం ద్వారా ధర తగ్గించేందుకు వ్యాపారులు ప్రయత్నిస్తున్నారని రైతులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కమ్మకోమటి నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, పాశం అప్పారావు, కేళోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో 50వేల ఓటర్లు

## 41 పంచాయతీలు..17ఎంపీటీసీ స్థానాలు

- త్వరలో మరో 5నూతన పంచాయతీలు ఏర్పాటు
- 17 ఎంపీటీసీలకు 98 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు..
- స్థానిక ఎన్నికలకు సమాయత్తం అవుతున్న అధికారులు




**కూసుమంచి, ఫిబ్రవరి 15,మహా:** ఒక వైపు పూర్తి స్థాయి కులగణన కోసం ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు చిన్న బ్రేక్ ఇచ్చినట్లే కనిపిస్తోంది..మరో వైపు స్థానిక ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం తమ పని తాము చేసుకుంటూ వెళ్తోంది.. ఎన్నికలకు కావాల్సిన ప్రక్రియ ను వేగవంతం చేసింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సర్వత్రా సిద్ధమవుతుంది.. ఇప్పటికే ఓటర్ లిస్ట్ ను పబ్లిష్ చేసిన ఎన్నికల సంఘం, ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలను ప్రకటించింది. ముందుగా మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం(జడ్పీటీసీ) లకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని భావించిన ఎన్నికల కమీషన్, అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటి వరకు ఎంపీటీసీ కల్గిన గ్రామాల్లో ఓటర్ లిస్ట్ ను తయారు చేసి గ్రామ పంచాయతీల్లో ప్రచురించిన ఈసీ, మండల, గ్రామస్థాయి అధికారులు, ఆ తరువాత పోలింగ్ కేంద్రాలను తయారు చేశారు. 500ఓట్లకు పైగా ఉన్న గ్రామాలను ఎంపీటీసీ కేంద్రంగా ఏర్పాటు చేశారు. సుమారు 400ఓట్లను కలిపి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు శనివారం గ్రామ పంచాయతీలలో పబ్లిష్ చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మండల స్థాయిలో అధికారులు సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలపై నాయకులను అభిప్రాయాలను అడిగారు. అభ్యంతరాలు పెట్టిన చోట అధికారులు సమీక్ష చేసి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

### మండలంలో మొత్తం 17ఎంపీటీసీ స్థానాలు

కూసుమంచి మండలం మొత్తం 41 పంచాయతీలు(ప్రస్తుతం) ఉండగా అందులో 17 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 16 స్థానాలు పాతవి అయినప్పటికీ ఒక స్థానం పేరు మార్చడం జరిగింది. గతంలో చౌటపల్లి ఎంపీటీసీ స్థానం ఉండగా, ఇప్పుడు ఇటీవలే నూతన పంచాయతీ గా ఏర్పాటైన బోడియతండా గ్రామాన్ని ఎంపీటీసీ గా పేరు మార్చారు. ఆ ఎంపీటీసీ పరిధిలో బోడియతండా, చౌటపల్లి, తుర్కగూడెం గ్రామపంచాయతీలు ఉన్నాయి. అలాగే గతంలో జక్కేపల్లి ఎంపీటీసీ స్థానం ఉండగా, దానిని మల్లెపల్లి ఎంపీటీసీ స్థానంగా అధికారులు పేరు మార్చారు. మల్లెపల్లి ఎంపీటీసీ పరిధిలో మల్లెపల్లి, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

### కూసుమంచి మండలం 50వేల ఓటర్లు..

కూసుమంచి మండలంలోని ప్రస్తుతం 41 పంచాయతీలలో 50,357 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. అందులో 24,321 మంది పురుషులు, 26,035 మంది మహిళలు ఉండగా, ఒకరు ఇతరులు ఉన్నారు. అందులో గైగొళ్ళపల్లి ఎంపీటీసీ స్థానంలో మొత్తం 2654మంది ఓటర్లు ఉన్నారు. అలాగే బోడియాతండాలో 2481మంది ఓటర్లు, నర్సింహులగూడెంలో 2834 మంది, పాలేరులో 2798 మంది, 3385 మంది, ఈశ్వరమాదారంలో 2462 మంది, పెరికసిగారంలో 2914 మంది, గోరీలపాడుతండాలో 2864 మంది, మల్లేపల్లిలో 2514 మంది, గట్టుసింగారంలో 2379 మంది, జుజ్జులరావుపేటలో 3403 మంది, కూసుమంచిలో 4069 మంది, పోచారంలో 2952 మంది, చేగొమ్మలో 3320 మంది, జీళ్ళచెరువులో 3192 మంది, లోక్యతండాలో 3354 మంది, నేలపట్టలో 2782 మంది ఓటర్లు ఆయా ఎంపీటీసీ పరిధిలో ఉన్నారు. అత్యధికంగా కూసుమంచి ఎంపీటీసీ స్థానంలో 4069మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా గట్టుసింగారం ఎంపీటీసీ పరిధిలో 2379మంది ఓటర్లు ఉన్నారు.

### మండలంలో 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

కూసుమంచి మండలంలో 41 పంచాయతీలు, 17ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 98 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. గైగొళ్ళపల్లి ఎంపీటీసీ పరిధిలో 5పోలింగ్ కేంద్రాలు, బోడియతండా ఎంపీటీసీ పరిధిలో 6పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే నర్సింహులగూడెం ఎంపీటీసీ పరిధిలో 6 కేంద్రాలు, పాలేరు ఎంపీటీసీ పరిధిలో 5 కేంద్రాలు, నాయకన్ గూడెం ఎంపీటీసీ పరిధిలో 6కేంద్రాలు, ఈశ్వరమాదారంలో 5కేంద్రాలు, పెరికిసింగారంలో 6 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే గోరిలపాడుతండా ఎంపీటీసీ పరిధిలో 6 పోలింగ్ కేంద్రాలు, మల్లెపల్లి లో 6 పోలింగ్ కేంద్రాలు, గట్టుసింగారం లో 4పోలింగ్ కేంద్రాలను, జుజ్జులరావుపేటలో 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే కూసుమంచి లో 7పోలింగ్ కేంద్రాలను, పోచారం లో 5పోలింగ్ కేంద్రాలు, చేగొమ్మలో 6 పోలింగ్ కేంద్రాలను, జీళ్ళచెరువు లో 6పోలింగ్ కేంద్రాలను, లోక్యతండాలో 5 పోలింగ్ కేంద్రాలను, నేలపట్ల ఎంపీటీసీ పరిధిలో 6 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఏర్పాట్లపై త్వరలో అధికారులు సమీక్ష జరగనుంది. అనంతరం పోలింగ్ కేంద్రాలలో లైటింగ్, పటిష్ట ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

# గిరిజన్లకు దిక్సూచి సేవాలాల్



**బోనకల్, ఫిబ్రవరి 16,మహా:** సంత్ సేవాలాల్ జయంతిని మండల కేంద్రంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రం లోనీ రైతు వేదిక నందు నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య,ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు బంజారా సాంప్రదాయంలో తలకు పాగా ధరించి వేడుకల్లో కనిపించారు.తాహసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు.దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ సక్కుబాయి,గిరిజన నాయకులు గూగులోత్ పంతు,మాజీ జెడ్పిటిసి బానోతు కొండ,బీపీ నాయక్, గూగులోత్ రామకృష్ణ, బానోతు మురళి,వేణు,రమేష్ ,గుగులోత్ నాగేశ్వం ́రావు, సైదా, జరపలా శివకృష్ణ,భూక్య కృష్ణ,రుప్లా నాయక్,,గోపి నాయక్,శ్రీను,జై సేవాలాల్ యూత్ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు,రావినూతల పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**బోనకల్, ఫిబ్రవరి 16, మహా:** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, పథకాలను ప్రవేశపెట్టిందని తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు శనివారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు గూగులోత్ లక్ష్మణ్, రమాదేవి ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# స్వర్ణలత సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 మహా:** కాంగ్రెస్ నాయకురాలు గోళ్ల స్వర్ణలత చేసిన సామాజిక సేవ కార్యక్రమాలు మరవలేనివి అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ల శ్రీనివాసరావు సతీమణి స్వర్ణలత దశ,దిన కార్యక్రమం శనివారం జరిగింది. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గోళ్ల స్వర్ణలత సామాజిక సేవలతో పాటు, కాంగ్రెస్ అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు గండు సైదులు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, మస్తాన్, సూరేపల్లి రామారావు, యడవల్లి నాగరాజు, గోపి ఉపేందర్, పెద్దపాక ముత్తయ్య, పతానపు నాగయ్య, బోయిన రేణుకరావు, రోశయ్య, కాలంగి నాగేశ్వరరావు, డేగల వేణు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
16-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



**మహా భద్రాచలం:** నిరుపేదలైన గిరిజనులకు ప్రపంచాన్ని చూసేటట్లు సేవలందిస్తున్న లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులకు అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి 150 గిరిజన గ్రామాలలో కంటి సమస్యతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి కంటి పరీక్షలు చేసి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసే విధంగ కృషి చేస్తున్న సభ్యులను గిరిజనులు జీవితాంతం తలుచుకుంటారని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలు చదువుతోపాటు ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ, ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి అహర్నిశలు సేవలందించిన లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినిలకు మరియు వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, రెడ్ క్రాస్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకట పుల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో గ్లోబల్ రెయిన్‌బో విద్యార్థుల ప్రభంజనం

**కూసుమంచి, ఫిబ్రవరి 15, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ఒలింపియాడ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఒక్కరు ఇద్దరు కాదు ఏకంగా 17 మంది విజయదుందుభి మోగించారు. సైన్స్, మ్యాథ్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. శనివారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విసి కే ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులతో పోటీ పడుతున్నారన్నారు. విద్యార్థులను ఆ విధంగా తర్ఫీదు నిచ్చిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఉజ్వల్ రెడ్డి ఐదవ తరగతి, విరాట్ ఐదో తరగతి, లీలార్థన్ మూడవ తరగతి, లక్ష్మీ చైత్ర ఐదో తరగతి, కృష్ణ ఆదిత్య, భారీ వాసవి నాలుగో తరగతి, ఆరాధ్య ఆరో తరగతి, బిందు ఎనిమిదో తరగతి, ఎస్.కె ముహసిన్ కౌసర్ ఏడవ తరగతి, సాహితీ ఆరో తరగతి.. సైన్స్ లో ప్రతిభ చాటాడు. గణితంలో నిహారిక మూడో తరగతి, హారిక ఏడవ తరగతి, శరణ్య ఆరవ తరగతి, వాసవి దేవి ఎనిమిదో తరగతి, అక్షయ 9వ తరగతి, యశస్విని ఏడో తరగతి, హారిక నాలుగో తరగతి, విద్యార్థులంతా జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహమ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ... ఒలింపియాడ్‌లు విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించేలా చేస్తాయన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిమితులకు మించి అన్వేషించడానికి ప్రోత్సహిస్తాయన్నారు. ఒలింపియాడ్ పరీక్షలలో విజయం సాధించడం వల్ల విద్యార్థి ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరుగుతుందన్నారు. అవార్డులు,



సర్టిఫికెట్లు అందించడంతో ఈ గుర్తింపు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి,కొత్త సవాళ్లను స్వీకరించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అభ్యాసం ,వ్యక్తిగత వృద్ధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందన్నారు. గణితం, సైన్స్ మరియు భాషలు వంటి అంశాలపై ఉత్సుకత , మక్కువను రేకెత్తిస్తాయన్నారు. సవాలుతో కూడిన సమస్యలను పరిష్కరించడంలో,కొత్త భావనలను కనుగొనడంలో ఉత్సాహం ఈ రంగాలపై జీవితాంతం ఆసక్తిని రేకెత్తిస్తుందన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

**కారేపల్లి,మహా:** బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శని వారం మండల వ్యాప్తం గా ఘనంగా జరుపుకు న్నారు.



స్థానిక బంజారా గిరిజన నాయకులు సంత్ సేవాలా ల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా గిరిజనుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మాలోత్ హెమ్లు నాయక్,బి. సుబ్బారావు,,బానోతు రాములు నాయక్,కేలోత్,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి రైల్వే స్టేషనులో రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరణ

**కారేపల్లి, మహా:** కరోనా సమయంలో కారేపల్లి రైల్వే స్టేషన్ లో రద్దు చేసిన రిజర్వేషన్ కౌంటర్ ను రైల్వే అధికారులు ఎట్టకేలకు పునరుద్ధరించారు. ఖమ్మం జిల్లాలో ఏకైక రైల్వే జంక్షన్ అయిన కారేపల్లి రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడం వలన గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనితో ఈ రైల్వే లైన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్ళు నడుస్తున్నా ఆ రైళ్లకు రిజర్వేషన్ కావాలన్నా, తత్కాల్ టికెట్లు కావాలన్నా ఈ ప్రాంత ప్రజలు ఖమ్మం కొత్తగూడెం లేదా డోర్నకల్ రైల్వే స్టేషన్లకు వెళ్లి రిజర్వేషన్ చేయించుకుని వచ్చి మళ్లీ కారేపల్లి లో రైలు ఎక్కాల్సిన దుస్థితి నెలకొని ఉండేది. దీనితో ఈ విషయమై రైల్వే అధికారులకు పలుసార్లు మొరపెట్టుకోగా ఎట్టకేలకు రైల్వే అధికారులు శనివారం నుండి రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించినట్లు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేసినందుకు రైల్వే అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ రైల్వే లైన్ లో రద్దు చేసిన మిగతా రైళ్లను కూడా పునరుద్ధరించి డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు గల అన్ని రైల్వే స్టేషన్లలో అన్ని రైళ్లకు హాల్టింగు ఇవ్వాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి రైల్వే అధికారులను కోరారు





## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**ముదిగొండ ఫిబ్రవరి 15 మహా :** మండల కేంద్రమైన ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ గిరిజన సంప్రదాయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,సేవాలాల్ మహారాజు గిరిజన ప్రజలకు చేసిన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం గిరిజన వంటలతో ప్రసాదం తయారుచేసి గిరిజనులు పంపిణీ చేశారు. ఎస్సై డి అనంతరాములు,నాయబ్ తహశీల్దార్ ఉసికల ఉపేందర్,ఆర్ఐ వహీదాసుల్తానా పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో కులాంతర వివాహం

**చింతకాని, (మహా):** పంది ళ్ళపల్లి గ్రామంలో ముదిరాజ్ పెద్దలు శనివా రం కులాం తర వివాహం చేశారు. గ్రామానికి చెందిన లింగం రవి అత్తులూరి తేజశ్రీ ప్రేమించుకున్నారు.



వీరిరువురు వేరువేరు కులస్తులు కాగా ఇరువురు కుటుంబ సభ్యులు ప్రేమ వివాహానికి ఒప్పుకోకపోవడంతో ప్రేమికులు చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబును ఆశ్రయించారు. దీంతో ప్రేమించుకున్న యువతీ, యువకుని తల్లితండ్రులను గ్రామ పెద్దలను పిలిచి వివాహానికి ఒప్పించారు. శనివారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఇరువురి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా వివాహం చేశారు. వరుడు లింగం రవి ముదిరాజ్ కులస్తుడు కాగా వధువు తేజశ్రీ దాసరి కులానికి చెందిన యువతి. ఈ కులాంతర వివాహానికి గ్రామ ప్రజలందరూ హాజరై ఆశీర్వదించారు. ఆలయ పూజారి మారుతి సత్యనారాయణ శర్మ, పూజారి మారుతి సురేష్ శర్మ వివాహ వేడుక జరిపించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు లింగం వెంకటేశ్వర్లు, తల్లి నరసమ్మ, వధువు తల్లిదండ్రులు అత్తులూరి రామ నరసయ్య, తల్లి అరుణ, ముదిరాజ్ కుల పెద్దలు లింగం వెంకటేశ్వర్లు, సింగారపు వీరభద్రం, మేకల సత్యనారాయణ ,మేకల ప్రసాదరావు, ఈర్ల బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు బండ్ల రామయ్య, అత్తులూరి బ్రహ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ కారణ జన్ముడు

**మహా భద్రాచలం:** బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు అని ఆర్ డి ఓ దామోదర్ రావు అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత్ సేవాలాల్ ను కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి వ్యతిరేకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డి ఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య, దుమ్ముగూడెం తహసీల్దార్ మామిడి అశోక్, ఏ టీ డి ఓ అశోక్, సి.సి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్ బ్యాన్సీ లాల్, వాంకుడోత్ కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ ఖీమా,



భూక్యా సాయి కౌశిక్, దేవ, రవి,మోహన్ లాల్,తర చంద్, , నాగులు, బి.వీరన్న ,బిచ్చ, తేజవత్ బలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి, భూక్యా సింధు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..